క్లుప్తంగా

పాఠశాలకు రూ.3.6లక్షల సామగ్రి వితరణ



దోర్నకల్: మండలంలోని పెరుమాళ్లసంకీస ఎంపీపీఎస్‌కు హైదరాబాద్‌కు చెందిన మిడ్‌విస్ట్ గ్రానైట్ కంపెనీ ప్రతినిధులు రూ.3.6లక్షల విలువైన సామగ్రిని అందించారు. డబుల్ డెస్క్ బెంచీలు, ప్యూరిఫైర్ వాటర్ మిషన్, సౌండ్ సిస్టం, బీరువా, టేబుళ్లు, కుర్చీలు, మార్కర్ బోర్డులు, 70 జతలు షూస్, పుస్తకాలు కొనుగోలు చేసి పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంతపల్లి కృష్ణారెడ్డి, ప్రతినిధులు పీవీ శివప్రసాద్, వినయ్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్యామల, మాలతి, అరుణాబాయి, ప్రదీప్, శకుంతల, అజీజ్‌అలీ పాల్గొన్నారు.

వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎంపీ కవిత



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని మానుకోట బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మంగళవారం దర్శించుకున్నారు. నామినేషన్ పత్రాలను స్వామివారి చెంత పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట నాయకులు పిచ్చిరెడ్డి, రవికుమార్, విజయ్, నర్సింహరావు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు బోనాలు



కురవి: సీరోలు మండలం చింతపల్లి శివారు బీక్యా తండాలో మంగళవారం ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలను తండావాసులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

మరిపెడ రూరల్: ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, అప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మండలంలోని గాలివారిగూడెంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని ఎమ్మెల్యే మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, తాజుద్దీన్, నెహ్రూనాయక్, అఫ్జల్, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

గూడూరు: ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండలంలోని కొల్లాపురంలో వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ సేవ పథకం కింద చేపట్టిన ప్రత్యేక శిబిరంలో మంగళవారం ఐసీడీఎస్ సీడీపీఓ అంగన్‌వాడీ వర్కర్లతో కలిసి సమావేశమయ్యారు. అనంతరం గ్రామస్తులు, విద్యార్థులతో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ఓటు హక్కు వినియోగంపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనిత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి



మహబూబాబాద్ రూరల్: పూజలు చేస్తున్న హిందూ సమాజం బాధ్యులు



గార్ల: హనుమాన్ చాలీసా పఠనం చేస్తున్న భక్తులు



దోర్నకల్‌లో హనుమాన్ శోభాయాత్రలో భక్తులు



బయ్యారం: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

మహబూబాబాద్ రూరల్: హనుమాన్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో భక్తులు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం పఠించారు.

గార్ల: గార్లలోని అంబేద్కర్‌నగర్‌లో గల దేవాలయంలో హనుమాన్ జయంతిని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీరామనామ భజన మండలి బృందం ఆధ్వర్యంలో 108 పర్యాయాలు హనుమాన్ చాలీసాను పఠించారు. అనంతరం దేవాలయం ప్రాంగణంలో గార్లకు చెందిన కంటెం వెంకన్న లక్ష్మి దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

బయ్యారం: మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బయ్యారంలో యువకులు మోటర్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

డోర్నకల్: డోర్నకల్‌లో మెయిన్ రోడ్డు నుంచి పాత డోర్నకల్ హనుమాన్ మందిర్ వరకు హనుమాన్ విగ్రహాన్ని ఊరేగించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక



కురవి: ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీఈటీ

కురవి: సీరోలు మండలం చింతపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం బి.శంకర్‌నాయక్, పీఈటీ పిల్లి కమల్‌కిశోర్ మంగళవారం తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో అండర్-18 విభాగం బాస్కెట్‌బాల్ జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు ఎ.వర్షిత్, వి.మహేశ్వరి, డి.శ్వేత, బి.సౌమ్యశ్రీ, టి.దీపిక ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈనెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లోని మియాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అస్గర్, సలీం, నాథరాజు, గుమ్మడి లలిత, లావణ్య కుమారి, రాధిక, అనిత విద్యార్థులను అభినందించారు.

గార్ల: గార్లకు చెందిన విద్యార్థులు ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ, ఉప్పరి ధనుష్, సిద్ధార్థ, సృజన్‌కుమార్, ఏదులూరి లక్ష్మి, కాముని రక్షితలు రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను కోచ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎస్సై జీనత్‌కుమార్, అసోసియేషన్ చైర్మన్ రామన్న, సీఐ చలమల నరేష్ అభినందించారు.

విద్యార్థులకు ప్రగతి పత్రాల అందజేత



మరిపెడ రూరల్: వీరారం అంగన్‌వాడీ కేంద్రంలో..



కేసముద్రం: నరసింహులగూడెంలో..

మరిపెడ రూరల్: విద్యార్థులకు విద్యతోపాటు ఆటలు, పాటలు, పౌష్టికాహారం అందిస్తూ వారి భవిష్యత్‌కు గట్టి పునాదులుగా అంగన్‌వాడీ కేంద్రాలు నిలుస్తాయని ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష అన్నారు. మండలంలోని వీరారం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే, అన్నప్రాసన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో నేటి నుంచి వేసవి సెలవులు కావడంతో విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రగతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రవికుమార్, లలిత, ఉపాధ్యాయులు రెహమాన్, సతీష్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, నాగేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి, సతీష్‌కుమార్, రేణుకాదేవి పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని నరసింహులగూడెం జీపీ ప్రాథమిక పాఠశాలలో ప్రగతిపత్రాన్ని అందజేసినట్లు హెచ్‌ఎం కొడిపాక రమేష్ తెలిపారు.

మరిపెడ రూరల్: మండలంలోని గాలివారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సీసీఈ ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులను స్కూల్ చివరి వర్కింగ్ రోజు పంపిణీ చేసినట్లు హెచ్‌ఎం భర్తాపురం మురళీధర్ రావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, షేక్ ఫైజుద్దీన్, బాలు, మహేష్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి



మాట్లాడుతున్న మాధవి

నెహ్రూసెంటర్: కార్మిక వ్యతిరేక, మతోన్మాద విధానాలను అవలంబిస్తూ దేశ కార్మికవర్గాన్ని మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. సంఘ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడారు. కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, దార స్నేహబిందు, జల్లె జయరాజు, తోట శ్రీనివాస్, వాసం దుర్గారావు, రాపోలు వీరన్న, కారపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేస్తే చర్యలు

నెహ్రూసెంటర్: ఆర్టీసీ సిబ్బంది డ్రైవర్, కండక్టర్లపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీన ఖమ్మం నుంచి మహబూబాబాద్‌కు వస్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్‌ను బలపాలలో ఆపలేదని ఓ మహిళ తన భర్తతో కలసి ద్విచక్రవాహనంపై బస్సును వెంబడించి బస్సును ఆపి డ్రైవర్, కండక్టర్‌పై దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇట్టి విషయంపై డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు డీఎం పేర్కొన్నాడు.

ఆలయ నిర్మాణ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని నర్సంపేట రోడ్డులో గల హనుమాన్ హిల్స్ (దేవుని గుట్ట)పై కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి గుట్టపై చేపట్టే ఆలయ నిర్మాణం, హనుమాన్ విగ్రహం ప్రతిపాదిత పనుల కరపత్రాలను ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, మున్సిపాలిటీ చైర్మన్ రాంమోహన్ రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ, ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, కన్న, రాజు, శివకుమార్, దేవాలయ ట్రస్టు చైర్మన్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం

తొర్రూరు: పట్టణంలో పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయం 18వ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయంలో సందడి నెలకొంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపారపు నాగేశ్వరరావు, చకిలాల నాగరాజు, కల్లూరి నాగేంద్ర చారి,దార నాగేశ్వర ప్రసాద్, వనామాల నాగేశ్వర రావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

గూడూరు: కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే దేశాభివృద్ధి జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండలంలోని రాజనపల్లిలో మంగళవారం బలరాంనాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ, వెంకన్నయాదవ్, శివ పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పూజారి

గార్ల: గార్ల లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో మంగళవారం లక్ష్మీసమేత నారాయణస్వామి కల్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతీఏటా చైత్రశుద్ధ పౌర్ణమి రోజు కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. పూజారి కేఎల్‌ఎన్ చార్యులు వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ తంతును నిర్వహించారు. పీఠలపై బనుకు శ్రీనివాస్‌యాదవ్ ప్రమీల, బనుకు ఓబుల్ రాజు అన్నపూర్ణ, మాటేటి హరిప్రసాద్ పద్మ, లింగయ్య యశోద, దంపతులు కూర్చున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రమేష్‌బాబు, రాంబాబు, రంగారావు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సిమ్‌కార్డుల పంపిణీ



సిమ్ కార్డులు అందిస్తున్న నోడల్ ఆఫీసర్

నెల్లికుదురు: ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన ఆన్‌లైన్ పనుల నిర్వహణ కోసం మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్‌నెట్‌తో కూడిన సిమ్ కార్డులను పంపిణీ చేసినట్లు నోడల్ ఆఫీసర్ ఏ.రాందాస్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం మండలంలోని 14 ప్రాథమికోన్నత, 34 ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలకు సిమ్‌కార్డులు అందించారు. హెచ్‌ఎంలు సాయిలు, లింగారెడ్డి, కోఆర్డినేటర్ సురేష్‌రెడ్డి, సుధాకర్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఆయిల్‌పామ్ తోట దగ్ధం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామ శివారులో ఆయిల్‌పామ్ తోటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని రూ.లక్ష విలువైన నష్టం వాటిల్లింది. బాధిత రైతు రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జయ్యారం గ్రామ సమీపంలో వేసిన ఆయిల్‌పాం తోటకు మధ్యాహ్నం మంటలు చెలరేగినట్లు తెలిపారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో మంటలను అదుపు చేశారు. తోటకు నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన డ్రిప్పు పైపులు పూర్తిగా కాలిపోయాయి. మూడున్నర ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటను సాగు చేయగా కొంతమేర తోట, డ్రిప్పు పైపులు కాలిపోగా రూ.లక్ష వాటిల్లినట్లు రైతు తెలిపాడు. పంట చేతికి వచ్చే సరికి తోటకు మంటలు చెలరేగడంతో రైతు బోరున విలపించాడు. తనను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు రాజు కోరుతున్నాడు.

సంక్షిప్త సమాచారం

ఉన్నత లక్ష్యంతో చదవాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని మహబూబాబాద్ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ డి.అమరావతి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో పూర్వవిద్యార్థి గాయత్రి ఎంబీబీఎస్ పట్టా పొందిన నేపథ్యంలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

సన్మానం



గార్ల: మండలంలోని గోపాలపురం హైస్కూల్లో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న దైద పద్మ పదవి విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామచంద్రు, ఉపాధ్యాయులు శివ, రాజేశ్వరి, మధు, వీరభద్రం, వీరన్న, వీరస్వామి, బుచ్చ, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నవంగర ప్రాథమిక పాఠశాలలో..

పెద్దవంగర: మండలంలోని చిన్నవంగర ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న పాకనాటి ప్రతాప్‌రెడ్డి పదవి విరమణ పొందారు. మంగళవారం చిట్యాల కాంప్లెక్స్ పరిధిలో సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు ఐలయ్య, సతీష్, శేఖర్, ప్రభాకర్ రెడ్డి, మధుసూధన్, బీమానాయక్, ప్రకాష్, శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.

సీఈటీ ఫలితాల్లో ప్రతిభ

మరిపెడ రూరల్: ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన టీజీ సీఈటీ ఫలితాల్లో మండలంలోని గుండెపుడి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు మిడతపల్లి రిషి, బయ్యా వర్షిత ప్రతిభ కనబర్చారు. హెచ్‌ఎం నామ విద్యార్థులను అభినందించాడు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నివేదిత, లింగన్న, వెంకటేశ్వరరావు, ప్రేమలత, యాదగిరి పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్లకంటి సూర్యం పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కె.భాస్కర్‌రెడ్డి, కోశాధికారి కె.సంపత్‌కుమార్, నాయకులు బలరాం, ప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

బయ్యారం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు రాసాల నరేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి పార్టీ జిల్లా అధ్యక్షుడు యలమంచలి వెంకటేశ్వరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నాయిని శ్రీను, చంద్రయ్య, లక్ష్మయ్య ఉన్నారు.

షేక్‌స్పియర్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రచయిత విలియం షేక్‌స్పియర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు విలియం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మమత, ఇంగ్లిష్ అధ్యాపకులు రాంరెడ్డి, అధ్యాపకులు యుగేందర్, బొంద్యాలు, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొడ్రాయి ఉత్సవాలు

దోర్నకల్: మండలంలోని హూన్యాతండాలో మంగళవారం రెండోరోజు బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. యంత్రపూజ, అష్టలక్ష్మి కుంకుమార్చన, సుగంధ ద్రవ్య అభిషేకాలు నిర్వహించారు.

ఉపాధి పనుల్లో జాగ్రత్తలు పాటించాలి

మరిపెడ రూరల్: వేసవి ఎండల తీవ్రత పెరిగినందున ఉపాధి పనులు చేసే కూలీలు పలు జాగ్రత్తలు పాటించాలని మరిపెడ ఏపీఓ మంగమ్మ అన్నారు. మండలంలోని అబ్బాయిపాలెంలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. కూలీలను పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నేడు పార్లమెంట్ ఎన్నికల సమావేశం

నెహ్రూసెంటర్: సీపీఐ పార్లమెంట్ ఎన్నికల సమావేశం నేడు పార్టీ జిల్లా కార్యాలయంలో జరగనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారథిరెడ్డి మంగళవారం తెలిపాడు.

గురుకులాలకు ఎంపిక

దంతాలపల్లి: మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 15 మంది విద్యార్థులు గురుకులాలకు అర్హత సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం మధుసూదన్‌రావు మంగళవారం తెలిపాడు.

సుదర్శన యజ్ఞం

మహబూబాబాద్ రూరల్: పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో మంగళవారం సుదర్శన యజ్ఞం పూజా కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణ చార్యులు ఘనంగా నిర్వహించారు.

గ్రామదేవతల ఆశీస్సులతోనే ప్రజలు సుభిక్షం

పెద్దవంగర: గ్రామ దేవతల ఆశీస్సులతోనే ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పడమటి తండాలో దుర్గామాత వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో ఆమె పాల్గొని కాంగ్రెస్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ముద్దసాని సురేష్, రంగు మురళీతోపాటు పార్టీ నాయకులతో కలసి పూజలు చేపట్టారు.

నల్లబెల్లం బస్తాల పట్టివేత

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని కురవి గేటు ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు విశాఖపట్నం నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే రైలు నుంచి ఆరు బస్తాల నల్లబెల్లం పడేశారు. వాటిని గుర్తించిఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించామని ఆర్పీఎఫ్ ఏఎస్సై శేషుబాబు మంగళవారం రాత్రి తెలిపారు.

క్రైం కార్నర్..

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మాతండా గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లక్ష్మాతండా గ్రామానికి చెందిన భూక్య అశోక్ (28) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో అతడు ఈనెల 15వ తేదీన పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

కొమ్ములవంచలో మహిళ..

నర్సింహులపేట: మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన ఒర్సు కొమురమ్మ(52) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఎస్సై గండ్రాతి సతీష్ కథనం ప్రకారం.. కొమ్ములవంచ గ్రామానికి చెందిన కొమురమ్మ భర్త వెంకన్న 6 సంవత్సరాల క్రితం మృతి చెందాడు. తనకున్న ముగ్గురు కుమారులు బతుకుదెరువు కోసం దూరప్రాంతాలకు వెళ్లారు. ఒంటరిగా ఉండలేక మనస్తాపానికి గురై ఈనెల 17వ తేదీన పురుగుల మందు తాగింది. వరంగల్‌కు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కుమారుడు యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

ఇరువర్గాల వర్గాల మధ్య ఘర్షణ: కేసు నమోదు

గార్ల: చింతచెట్టు కొమ్మల విషయంలో ఇరువర్గాల మధ్య జరిగిన దాడిలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన పాతపోచారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై జీనత్‌కుమార్ కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం పాతపోచారం గ్రామానికి చెందిన గోనె రామ్మూర్తి చింతచెట్టు కొమ్మలు పప్పుల సురేందర్ ఇంట్లోకి వచ్చాయి. మా ఇంట్లోకి వచ్చిన కొమ్మలు కొట్టించాలని సురేందర్, రామ్మూర్తి ఇంటికి వెళ్లి అడగగా, ఇరువురి కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో రామ్మూర్తి, శశికుమార్‌ల తలలకు తీవ్రగాయాలయ్యాయి. రామ్మూర్తి మనుమడు శశికుమార్ ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన పప్పుల సురేందర్, ముత్తమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఇసుక నిల్వలు సీజ్, వేలంపాట

నర్సింహులపేట: మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను మంగళవారం సమాచారం మేరకు తహసీల్దార్ నాగరాజు, ఎస్సై సతీష్ తనిఖీలు చేశారు. గ్రామంలో తొమ్మిది ప్రదేశాల్లో 57 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేశారు. మంగళవారం సాయంత్రం గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో అధికారులు సీజ్ చేసిన ఇసుకను వేలం వేశారు. సుమారుగా 57 ట్రిప్పుల ఇసుకను వేలంవేయగా రూ.1,02,500 వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ సైదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

కొత్తగూడ: రోడ్డు ప్రమాదంలో పీహెచ్‌సీ డాక్టర్‌కు గాయాలైన సంఘటన గాదె వాగు సమీపంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పీహెచ్‌సీలో విధులు ముగించుకుని కారులో ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో మూలమలుపు వద్ద అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో డాక్టర్ శివ ప్రసాద్, ఆయుష్ అటెండర్ జయపాల్‌కు గాయాలయ్యాయి. వీరిని వరంగల్ పట్టణంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి



గార్ల: విద్యుదాఘాతానికి పాడిగేదె మృతిచెందిన సంఘటన మంగళవారం గార్లలో చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్లకు చెందిన బాడిసె లక్ష్మి ఉదయాన్నే గేదెలను మేతకు వదిలిపెట్టింది. గేదె పంట భూముల్లో మేత మేసుకుంటూ వెళ్తుండగా, గత రాత్రి వీచిన ఈదురు గాలులు, అకాల వర్షానికి తెగిపడిన విద్యుత్ లైన్ తీగలకు గేదె తాకడంతో గేదె అక్కడికక్కడే మృతిచెందింది. సంఘటనా స్థలాన్ని విద్యుత్ ఏఈ మహేంద్రబాబు సందర్శించారు. గేదె విలువ రూ.లక్ష వరకు ఉంటుందని, నష్టపరిహారం చెల్లించాలని బాధితురాలు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసింది.

తల్లిదండ్రులను గౌరవించాలి



మహబూబాబాద్: విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని, వారిని మించిన దైవం లేదని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గీతాంజలి గ్రూప్స్ చైర్మన్ వేముల సుబ్బారావు, డైరెక్టర్లు ప్రతాప్, కిరణ్‌కుమార్, దేవేందర్, పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.